మంగళవారం
మార్చి 04, 2025
www.siridaily.com
సిరి

# ఖేడ్, పట్టణములోని రోడ్లు బాగు చేయరా..?





## పట్టణంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు

## జాతీయ రహదారి పనులు వేగవంతం చేయకపోతే రాస్తారోకో చేస్తాం

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ మార్చి 3 (సిరి న్యూస్):

నారాయణఖేడ్ బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ నారాయణఖేడ్ టు హైదరాబాద్ ప్రధాన రహదారి రాజీవ్ చౌకు, నుండి మంగళ పేట్, వరకు రోడ్డు ఇరువైపులా గుంతల మయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ గుంతలను అప్పుడప్పుడు కంకర డస్ట్ తో గుంతలను నింపడంతో మరింత దుమ్ము దూళీగా మారి వాహనదారుల కళ్ళల్లో పడి ప్రమాదాలకు ఆస్కారంగా మారింద న్నారు. ఈ రోడ్డును ఎన్నటికీ బాగు చేస్తారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మండిపడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 353 కోట్ల రూపాయలతో నారాయణఖేడ్ బీదర్ 161 బి రోడ్డు మంజూరు చేయించమన్నారు.ఈ జాతీయ రహదారి పనులు చేపడుతున్న కాంట్రాక్టరే నారాయణఖేడ్ పట్టణంతో పాటు సంబంధిత రూట్లోలోని రహదారులను మెరుగుపర్చాల్సి ఉందన్నారు. ఈమేరకు టెండర్ నిబంధనలు ఉంటాయన్నారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం నారాయణఖేడ్ పట్టణంలోని రోడ్ల నిర్వహణను పట్టించుకోవడం లేదన్నారు. పట్టణంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారి వాహనదారులు పక్కనే ఉన్న షాప్ యజమానులు దుమ్ము ధూళితో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.నిజాంపేట్ నుండి బీదర్ వరకు కొనసాగుతున్న ఎన్ హెచ్ 161బి రోడ్డు పనులు సైతం సక్రమంగా చేయడం లేదన్నారు. రోడ్డు పనులను బిట్ల వారీగా పూర్తి స్థాయిలో చేపట్టాల్సి ఉండగా నెలల తరబడి జాప్యం చేస్తుండడంతో వాహనా దారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వారం రోజుల్లోగా నారాయణఖేడ్ పట్టణంలోని రోడ్ల నిర్వహణ పనులతో పాటు జాతీయ రహదారి పనులు వేగవంతం చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేస్తామని మాజీ శాసన సభ్యులు భూపాల్ రెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లు అభిషేక్ శెట్కార్, విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ ఎంపిటిసి ముజామిల్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్ సంగప్ప తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని పరామర్శించిన నీలం మధు

సంగారెడ్డి, మార్చి 3 సిరిన్యూస్:



గుండెకు సంబంధించిన సమస్యతో శస్త్ర చికిత్స చేసుకున్న నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పరామర్శించారు. సోమవారం ఉదయం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో మదన్ రెడ్డిని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రెండు సార్లు ఎమ్మెల్యేగా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు నిస్వా ర్థంగా సేవలందించిన మదన్ రెడ్డి ప్రజల ఆశీస్సులతో పాటు భగవంతుడి కృపాకటాక్షాలతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మరో అవకాశం

ఐడిఏ బొల్లారం, మార్చి 03 సిరి న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం 2020 లో దరఖాస్తు చేసుకున్న బాధితులకు మరో అవకాశాన్ని కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ 25% రాయితీతో మార్చి 31, 2025 వరకు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. దీనిపై ఎటువంటి సందేహాలు ఉన్న అంటే కాల్ సెంటర్ 7989346366 నెంబర్కి కాల్ చేసి తెలుసుకోవచ్చని లేనియెడల మున్సిపల్ కమిషనర్ని సంప్రదించాలని తెలిపారు.

# కేతకి జాతర హుండీ ఆదాయం రూ.11.70 లక్షలు

ఝరాసంగం మార్చి 3 సిరి న్యూస్:



మండల కేంద్రంలోని దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. మహాశివరాత్రి నవాహ్నిక బ్రహ్మోత్సవాలకు హుండీలో కానుకల రూపంలో వేసిన నగదు రూ,11 లక్షల 70 వేల 098 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి శివ రుద్రప్ప తెలిపారు. కామారెడ్డికి చెందిన రాజరాజేశ్వర సేవా సమితి, హైదరాబాద్ కు చెందిన చెన్నకేశవ సేవా సమితి,ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. హుండీ పర్యవేక్షకులుగా దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, ఆలయ సిబ్బంది, స్థానిక ఎస్.ఐ టి. నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భక్త మార్కండేయ విగ్రహాల ఊరేగింపు

నారాయణఖేడ్ మార్చి 3 (సిరి న్యూస్):

నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తా నందు అత్యంత సుందరమైన భక్త మార్కండేయ మహా దేవాలయ నిర్మాణం పూర్తయింది. సోమవారం భక్త జన సంద్రంతో సత్యనారాయణ మందిరం నుండి నారాయణఖేడ్ పుర వీధులగుండా విగ్రహాల ఊరేగింపు మహా భక్త మార్కండేయ మందిరం వరకు భారీగా కలశాలతో,కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో భజన, మరాఠా డోల్ మహిళా కోలాటం నృత్యాల నడుమ అంగరంగ వైభవంగా ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమం ర్యాలీలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతులు సంగ్రామం మహారాజ్, గజేంద్రభారతి మహారాజ్ ,మార్కండేయ భక్తులు, పద్మశాలీయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిఎస్టి రాబడిలో దేశంలోనే చివరన తెలంగాణ:ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, మార్చి 3 ( సిరి న్యూస్ )



తెలంగాణలో జీఎస్టీ వసూళ్లు మొదటి సారిగా గత సంవత్సరంతో పోలిస్తే 1% కంటే తక్కువకు పడిపోయిందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రతి సంవత్సరం జీఎస్టీ వసూళ్లు కనీసం 15% వృద్ధిని నమోదు చేస్తుండేది. కాంగ్రెస్ అసమర్ధ పాలన ఆర్థిక వృద్ధికి గొయ్యితిసి పాతరేషారన్నారు. దేశంలోనే అగ్రభాగనా ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారు.అనుభవం లేని నిర్ణయాల వల్లే తెలంగాణ ఆర్థిక రంగంలో వెనకకు. ..రాష్ట్రా రాబడులు రాకుండా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.బిఆర్ఎస్ హయాంలో రాకెట్ వేగంతో ఆదాయ వృద్ధి.కాంగ్రెస్ పాలనలో కీలక రంగాలు దెబ్బతిన్నాయన్నారు.వాటి ప్రభావంతో జిఎస్టి వృద్ధి స్థంభించిందన్నారు.

# మండల బిజెపి ఉపాధ్యక్షునిగా బాలకిషన్

వెల్దుర్తి మార్చి 3 సిరిన్యూస్ :



వెల్దుర్తి మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షునిగా ,ఆరెగూడెం గ్రామానికి చెందిన కుస్తీ బాలకిషన్ ముదిరాజ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు పడిగె దాసు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చెంది నర్సింలు, కోదండ శేఖర్ గౌడ్. మాజీ ఉపసర్పంచ్ కర్రెవెంకటేష్, మాజీ ఎంపిటిసి శివ రాములు, మండల నాయకులు గోనయ్య, యుగేందర్, నాగరాజ్ వెంకటేష్ నర్సింలు పాల్గొన్నారు.

# వారం లోపే పెళ్లి.. ఈలోగా సూసైడ్ !

నారాయణఖేడ్ మార్చ్ 3 (సిరి న్యూస్):

నాగలిగిద్ద మండలం కరస్ గుత్తి తండాకు చెందిన అనిల్(20) సోమవారం నేషనల్ హైవే రహదారి 161 మంజీర బ్యాక్ వాటర్ బ్రిడ్జి పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 3 రోజుల క్రితం మంజీరా బ్రిడ్జి వద్ద బైక్ పెట్టి అనిల్ కనిపించకుండా పోయాడన్నారు. అనుమానంతో ఉదయం మంజీర నదిలో గాలింపు చేయగా మృతదేహం లభ్యమైందన్నారు. అనిల్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని చూసిన కుటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు. కాగా వారంలో అనిల్ పెళ్లి ఉందన్నారు. ఈలోపే ఇలా జరగడంతో వారి కుటుంబంలో తండాలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.